

# ముష్టి అబ్బి

రచన :: డి. వి. ల.

ఓ అబ్బీ నీకు వేళాపాళా లేదూ రోజూ రావడమేనా ముష్టికి? పైగాముష్టి వెయ్యకుండానే ఒక్కొక్కరోజున వెళ్ళిపోతావు. పైగా మాయింటి దగ్గర చాలాసేపు నుంచుంటావెందుకు? ఎందుకు అలా కళ్ళ నీళ్ళు పెట్టుకుంటావు రోజూ'' ''వెళ్ళిపోతాబుల్లి. నాన్నా'' ఓబిచ్చగాడు రోజూముష్టికి వచ్చి మన ఇంటిదగ్గర నుంచుని ఏడ్చి వెడతాడు ముష్టి అసలు అడగనే అడగడు. ''ఈ సారి వచ్చినప్పుడు నాకు చూపించు తల్లీ నేను వాడి విషయం తెలుసుకుంటా'' ''అడుగో మన గుమ్మందగ్గర నుంచున్నాడు. వాడే నాన్నా'' ''అబ్బీ నీదేవూరు'' ''ఏ వూరైతేమాత్రం ఏమిటి బాబు అన్ని వూళ్ళు నావే'' నీపేరెవరు? ''నా పేరుతో మీకేం నిమిత్తం బాబు'' అలా చెబుతావేమిటి సరిగ్గా చెప్పు ''నావిషయం కావలసిన వాళ్ళుయీ ప్రపంచంలో లేరు. నాజీవిత విషయాలు ఎవరికీ అవసరం లేదు. ఏదో కొద్ది కాలం గడిపివేస్తే జీవితం అంతమైపోతుంది. అదేమిటి అబ్బీ అంత విరక్తిస్వభావముతో మాట్లాడుతున్నావు. నీమాటలను బట్టి చూస్తే నీజీవిత చరిత్ర చాలా వున్నట్లు కనిపిస్తోందే. నీవైఖరిని బట్టి నీజీవితంలో ఏదో విషాదాంత ఘట్టము తటస్థపడివుండాలి. ఎందుచేతనో నీవిషయాన్ని తెలుసుకోవాలని ఉంది. ''ఎందుకు బాబు మీబోటి గొప్పవాళ్ళు మాబోటి బీదవాళ్ల జీవితాలను తెలుసుకొని ఏమి ప్రయోజనం? వాటివల్ల యితరులు కూడా బాధపడడం యింకోటి లేదు. ''అదికాదు అబ్బీ నాకు చాలా ఆత్రుతగాఉంది. నీవు చెబితేనేగాని వెళ్ళడానికి వీల్లేదు. నీకు మిగతా చోట్ల ముష్టిపెట్టకపోతేఅదికూడా మేమే పెడతాం'' ''అందుకోసం కాదుబాబు.నాకు చెప్పడానికి నోరు రావటంలేదు. కాని మీమాట ఇంక తీసి వెయ్యలేను. ''నాది బెంగాల్ రాష్ట్రంలో ఒక చిన్న పల్లెటూరు. నాపేరు గోపాల్ మాది చాలా బీదకుటుంబం నాకు యిరవై సంవత్సరాలున్నప్పుడు రైల్వేలో సిగ్నల్

లాగే వాడిక్రింద జేరాను అందులో చాలా సంవత్సరాలు పనిచేసి సంసారాన్ని రెక్కలు మీద గడిపివేస్తూవుండేవాణ్ణి'' జ్యోతి ''నీపె ళ్ళామేది. నీకు పిల్లలు లేరా'' అని అడిగే టప్పటికి గోపాల్ మొహం నెత్తురు విహీన మైంది. మాట్లాడలేక పోయాడు. ముఖం మీద గుడ్డ కప్పుకొని లోలోపల ఏడ్వడం మొదలు పెట్టాడు. ''నాభార్య గతించింది. ప్రమాదము వల్ల మరణం సంభవించింది. నాకు రోజూ నేనుండే చోటుకి అన్నం తీసుకువచ్చేది. కొన్నాళ్ళ తరువాత ఒక రోజున రైలు టైము అవడం వల్ల సిగ్నల్ ఇచ్చాను. బండి కేబిన్ దగ్గరకు సమీపించింది. ఇంతట్లోకి నాభార్యా అన్నం పట్టుకు వస్తూ పట్టాలు దాటింది. రైలు క్రిందబడి చనిపోయింది. అప్పుడికి నాకు ఒక్కతే మూడు సంవత్సరాలు వయస్సుగల కూతురుంది. మాటలు బాగా వచ్చాయి నాకు ఇంటిదగ్గరదిక్కెవరూ లేకపోయారు నౌకరీ మానివేస్తే పొట్ట గడవదు. పిల్లను నాతోకూడా తీసుకువస్తే రైలుదగ్గర ప్రమాదం. అందుచే అన్నీ పెట్టి తలుపు వేసి వచ్చేవాణ్ణి. అప్పడికి నామనస్సంతా పాడయి పోయింది. నేను చనిపోయేదాక ఎల్లాగోనని ఆలోచిస్తే కడుపు చెరువై పోయేది. నాకు నిద్దుర పట్టేదికాదు. ఈ సందర్భంలో ఎపుడైనా తప్పుడుసిగ్నల్ యిస్తానేమోనని భయం వేసింది నాకు అప్పుడుNight Dutyమరీ బాధగా వుండేది. ఇంటిదగ్గర పిల్లకు కాసినిమంచినీళ్లు ఇచ్చేవారు కూడా లేరు. ప్రక్కఇంటివాళ్లు మాఅమ్మాయిని కాస్తకనిపెడుతూ వుండేవారు. మామూలుగా నేను యింటికి వెళ్ళి చూసేటప్పటికి అమ్మాయి యింట్లో లేదు. ప్రక్క వాళ్ళను అడిగాను వాళ్లు తెలియదన్నారు. తరువాత కొన్నాళ్ళకు ఎవరో తీసుకు పోయారని తెలిసింది. నాకు వెంటనే మతి పోయింది. నిశ్చేష్టుడనై పోయాను. రాత్రి పగలనక ఊరూర తిరగడం మొదలు పెట్టాను. ప్రాణాలన్నీ ఆ తల్లిమీదే ప్రంచా నేను పని నుంచి రాగానే ''నాన్నా'' అని కౌగలించుకొనేది. ఇప్పుడెక్కడుందో. ఏంకష్టాలు పడుతోందో ఒక్కసారి చూచి ప్రాణాలువదలివేద్దామని బయలుదేరాను.'' ఈ మాటలు విని జ్యోతి ఏడ్వడం మొదలు పెట్టింది. ఆమె మిక్కిలి జాలిగుండెకలది. ఇంతసేపు బిచ్చగాడు ఆమె మొహం కేసి చూచాడు. అతను ఎందుకనో రోజూ ఆపిల్ల మొహంకేసి ఐదు నిమిషాలు చూచి వెళ్ళి పోతూ వుండేవాడు. ఆఖరికి పట్టలేక అడిగినాడు. ''నీపేరెవరమ్మా'', అని ''నాపేరు జ్యోతి'' ఆ, ఆఏమి నాకూతురు జ్యో...తి'' ''అబ్బీ, అబ్బీ అల్లా పడిపోయావేమిటి'' ''అబ్బిని కాదు నాజన్మ తరించింది. ఇంక నాప్రాణాలు వదలి వేస్తా''